# నెల్లూరులో ఏ ఎమ్మెల్యే సీటుకు కత్తెర పడనుందో!

నిరవధికంగా వాయిదా పడిపోయిందనుకున్న నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ మళ్లీ మొదలైంది. పునర్విభజన వల్ల తమ స్థానాలకు ముప్పు వస్తుందని భావించిన ఎమ్పీలు కేంద్రంపై వత్తిడి తెచ్చి; 1991 సెన్సస్ బదలు 2001 సెన్సస్ ప్రకారం జరపాలని మెలికపెట్టి వాయిదా వేయించారు. 2001 సెన్సస్ లెక్కలు ఇప్పటి వరకు అధికారికంగా ప్రచురణే కాలేదు. అందువల్ల రేపు 2004లో జరిగే ఎన్నికలకు ఈ బెడద వుండదని రాజకీయవాదులందరూ హాయిగా వూపిరి పీల్చుకున్నారు. డీలిమిటేషన్ కమీషన్ ఛేర్మన్ కులదీప్‌సింగ్ ఆ మధ్య పత్రికలకు ఒక ఇంటర్వ్యూ ఇస్తు - రేపటి ఎన్నికల లోపల తమ పని నిర్వర్తించడం అసాధ్యం అని ప్రకటించాడు కూడా! ఈ లోపల ఏ పురెలో ఏ పురుగు తొల్చిందో కాని - ఉన్నట్లుండి పునర్విభజన తతంగాన్ని ప్రారంభించేశారు. అనధికారపు సెన్సస్ లెక్కల ఆధారంగా నియోజకవర్గాల సంఖ్య, జిల్లాల వారీ కేటాయింపు వంటి తతంగాలు జరిపించేస్తున్నారు. ఈ మేరకు పేపర్ నంబర్ వన్ విడుదలైంది.

**మళ్లీ ముందుకు వచ్చిన అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన**

2001 సెన్సస్ లెక్కలు రేపు ఫిబ్రవరిలో విడుదలౌతాయి. ఆ లోపు ప్రాథమిక సమాచార సేకరణ పూర్తి చేస్తే - సెన్సస్ గెజిట్ ప్రకటన వెలువడగానే పునర్విభజనకు అధికారిక ముద్ర వేసేయవచ్చునన్నది ఆలోచన అట. ఆ ప్రకారమైతే వచ్చే జూన్ నాటికి మొత్తం ప్రక్రియ పూర్తవుతుంది. మన అసెంబ్లీ ఎన్నికలు సెప్టంబరు ప్రాంతంలో జరగాలి కాబట్టి కొత్త నియోజకవర్గాలకే ఎన్నికలు జరిపించవలసి వుంటుంది. అయితే దీన్ని ఢిల్లీలో పలుకుబడి గల్గిన ఎమ్పీలు పడనిస్తారా అన్నది సందేహం. వారు మరొక మడత పేచీ పెట్టరన్న నమ్మకం లేదు.

ఇప్పుడు డీలిమిటేషన్ కమీషన్ విడుదల చేసిన ప్రాథమిక పత్రం ప్రకా

తొరవ 7పేజీలో



పెద్దాస్పత్రి ఎదురుగా దొడ్ల సుబ్బారెడ్డి ధర్మసత్రాన్ని కబ్జాచేసి నడుపుతున్న ప్రగతి విద్యాలయం

# ధర్మసత్రం దురాక్రమణ 'బెజవాడ' కుటుంబం చేయదగిన పనేనా?

నెల్లూరు జిల్లాలో నిజమైన వదాన్యులెవరని ప్రశ్నించుకొంటే మొట్టమొదటగా చెప్పుకోవలసిన వారు - దొడ్ల సుబ్బారెడ్డి కుటుంబీకులు. వారివన్నీ సార్థక దానాలు. పెద్దాస్పత్రి, వీకెడబ్ల్యు కాలేజి వారి దాతృత్వానికి శాశ్వత ప్రతీకలు. దొడ్ల సుబ్బారెడ్డి గారు గతించినా ఆయనలోని ధర్మగుణం మాత్రం ఆయన సోదరుడు చెంచురామరెడ్డి గారి ద్వారా, తర్వాత తరంలో శేషారెడ్డి గారి ద్వారా సజీవంగానే వుండిపోయింది. జిల్లాలోని ఇతర సంపన్నుల వలె ప్రచారం కోసమో, పలుకుబడి పెంచుకోవడం కోసమో దానాలు చేయడం వారి కలవాటు లేదు. తామిచ్చే ప్రతి పైసా ప్రజలకు సంపూర్ణంగా వినియోగపడితే చాలునన్నది వారి తత్వం. ఆ దృక్పథంతోనే చెంచురామరెడ్డి గారు పొదలకూరు రోడ్డులో హైస్కూలు, ట్రంకురోడ్డులో మహిళా గ్రంథాలయం నిర్మించారు.

ఇంతే ఉదాత్త సంకల్పంతో వారు నెలకొల్పిన సంస్థ - దొడ్ల సుబ్బారెడ్డి సత్రం. పెద్దాస్పత్రి ఎదురుగా విశాలమైన స్థలంలో, 30గదులలో ముప్పయ్యేళ్ల క్రితం నిర్మించారు దాన్ని. ఆ గదులు కూడా చాలా పెద్దవి. ప్రతి గదికీ బాత్‌రూం, వంటకు ఏర్పాట్లు వున్నాయి. పెద్దాస్పత్రిలో దీర్ఘకాలం చికిత్స చేయించుకోవలసిన రోగుల కోసం కట్టారు. ఆస్పత్రి ఆర్ఎంఓ ధృవీకరణ పత్రం తెచ్చిన వారికి, నామమాత్రంగా మూడు రూపాయలు వసూలు చేసి గదులు ఇచ్చేవారు. రోగుల బంధువులకు ఎంతో సౌకర్యంగా వుండేది. మద్రాసు వీరారెడ్డి సత్రం తరహాలో నడిచిన సంస్థ!

ఇప్పుడీ సత్రం ఒక ప్రైవేటు స్కూలు పరమైపోయింది. భూస్థితిలో, సంపదలో, సామాజిక ప్రతిష్టలో దొడ్ల కుటుంబానికి ఎంత మాత్రం తీసిపోని బెజవాడ కుటుంబానికి చెందిన ఒక యువకుడు ఈ స్థలాన్ని కబ్జా చేయడం మరీ విచారకరం. పైగా మా తాతలు నేతులు త్రాగారు, మా మూతులు వాసన చూడండి అని డంబాలు పల్కే తత్వం ఆయనది! ప్రగతి మహా విద్యాలయం పేరిట ఇక్కడొక కార్పొరేట్ స్కూలు నడుపుతున్నాడాయన. ఒక్కొక్క స్టూడెంట్ నుంచి 7వేలకుపైగా డొనేషన్ దండి, లక్షల్లో లాభాలార్జిస్తున్న స్కూలు అది. ఈ దురాక్రమణతో పెద్దాస్పత్రికి వచ్చే నిరుపేద రోగుల పరిస్థితి దుర్భరంగా తయారైవుంది. ఆస్పత్రి వరండాలో, చెట్ల క్రింద కాలం గడుపుతున్నారు వారు. సత్రంలో అయితే స్వంతంగా వంటా వార్పు చేసుకొంటారు కాబట్టి బరువు తెలియదు. ఇప్పుడది లేకపోవడంతో పూటకు గతిలేని వారు కూడా హోటళ్లపై ఆధారపడవలసి వస్తున్నది. వారికది ఎంత భారమో వూహించుకోవచ్చు.

**ధర్మగుణానికి ఆనవాలు వంటి దొడ్ల సుబ్బారెడ్డి సంస్థలను వ్యాపార మయం చేయవద్దు!**

తొరవ 7పేజీలో


శుభాభినందనలు



ఎ.బి. వాజ్‌పాయ్ గారు
ప్రధానమంత్రి



ఎమ్. వెంకయ్యనాయుడు గారు
బి.జె.పి. జాతీయ అధ్యక్షులు



ఎల్.కె. అద్వాని గారు
ఉప ప్రధాని



నిష్కళంక ప్రజాసేవకుడు,
అంచెలంచెలుగా జాతీయస్థాయికి ఎదిగిన తెలుగుతేజం
గౌ॥ శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు గారి ఆశీస్సులతో
రెండు పర్యాయములు జిల్లా బి.జె.పి. పార్టీకి నాయకత్వం
వహించి కార్యకర్తల మన్ననలు పొంది నేడు మూడవ
పర్యాయం నెల్లూరు జిల్లా బి.జె.పి. అధ్యక్షులుగా ఎన్నికైన
సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి గారికి
మా హృదయ పూర్వక శుభాకాంక్షలు.

వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని
మనసారా కోరుకొంటూ..........

సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి
నెల్లూరు జిల్లా బి.జె.పి. అధ్యక్షులు

పొన్నేరి మురళి బాబు ఐస్‌క్రీమ్స్, నెల్లూరు.



నెల్లూరు సాగతోటలో డ్రైనేజీ మరమ్మత్తు పనుల విషయమై డాక్టర్లతో చర్చిస్తున్న ఎమ్మెల్యే వివేకానందరెడ్డి

# గుంటల్లో నిధులు గుటకాయస్వాహా

సర్వేపల్లి నియోజకవర్గంలో బోగస్ పనుల పేరిట వివిధ పథకాల నిధులను తెలుగు తమ్ముళ్లు స్వాహా చేయడం రివాజుగా మారింది. తోటపల్లి గూడూరు మండలంలో కోడూరు - ఈదూరు జాయింట్ చెరువు వుంది. అతి పెద్ద ఆయకట్టు కల్గిన ఈ చెరువును సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌గా మార్చడం కోసం ఏడు కోట్ల రూపాయలతో మంత్రి చంద్ర మోహన్‌రెడ్డి ప్రతిపాదనలు సిద్ధం చేయించారు. ఈ పనికి త్వరలో టెండర్లు కూడా పిలవనున్నారు. ఈ దశలోనే 2002-03 సంవత్సరంలో నీరు - మీరు పథకంలో విడుదలైన నాలుగు లక్షల రూపాయలతో చెరువులో గుంటలు తవ్వే కార్యక్రమం తూతూ మంత్రంగా జరుగుతోంది. వాస్తవంగా ఈ చెరువు లోతుగా వుంటుంది. నీళ్లువస్తే చాలా రోజులు నిల్వ వుంటాయి. మళ్లీ ఈ గుంటలేమిటో? ఈ పనికి ఇప్పటి వరకు ఇరిగేషన్ అధికారుల అనుమతి కూడా లేదట. మురిగిపోయిన నిధుల జాబితా లోని ఈ పనిని కాపీచేవాస్తే చేసి నాలుగు లక్షలు నొక్కేయాలని తెలుగు నేతలు దీనికి పూనుకొన్నారు. మంత్రి ఆశీస్సులు లేకుండా ఈ పని చేయగలరా?

## కోవూరు డాక్టర్ వివరణ

మే 2తేది 'జమీన్‌రైతు' పత్రికలో 'ధర్మాస్పత్రి' శీర్షికతో వచ్చిన వార్తకు ఆస్పత్రి ఇన్‌ఛార్జ్ డాక్టర్ సీతాలక్ష్మి

తరువాయి 7పేజీలో




# బీర్లు తాగారు - మంచ మెక్కారు

కాలం చెల్లిన బీరు తాగి 20 మంది యువకులు ఆస్పత్రి పాలైన సంఘటన రాపూరులో జరిగింది. రాపూరులో సిండికేట్ అయిన బ్రాందీషాపుల యజమానులు సంవత్సరం క్రితం తయారైన బీరు బాటిళ్లను విరివిగా అమ్మారు. బ్రాందీ, విస్కీలు ఎక్కువ కాలం నిల్వ చేస్తే మద్యపాన ప్రియులకు బాగా కిక్కెక్కుతుంది. కాని బీరు తయారు చేసిన ఆరు నెలలలోగానే తాగాలి. చెడిపోయిన బీర్లు తాగిన యువకులు వాంతులు, విరోచనాలతో బాధపడి ఆస్పత్రుల్లో చేరి సెలైన్ ఎక్కించుకొన్నారు. బ్రాందీషాపుల యజమానులు వీటిని నరసింహకొండలోని ఎక్సైజ్ డిపో నుంచి తెచ్చామంటున్నారు. లండన్, కళ్యాణి, వరియన్ 6000 కంపెనీల బీర్లు తాగి ఇలా అయ్యిందని బీరు బాబులంటున్నారు.

## జనచైతన్య యాత్రలో ఆదాలను నిలేశారు

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాకరంగా చేపట్టిన జనచైతన్య యాత్రలో తొలిరోజు అల్లూరు ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర్‌రెడ్డికి బుచ్చిరెడ్డిపాళెం ప్రజలు సమస్యల హారంతో స్వాగతం చెప్పారు. గురువారం ఈ యాత్రను ఆదాల ప్రభాకర్‌రెడ్డి పి.డబ్ల్యూ.డి బంగ్లా నుంచి ప్రారంభించి నాలుగడులు వేసి ఖాజానగర్‌ను చేరారో లేదో అక్కడి ప్రజలు మంచినీళ్ల విషయమై ఎమ్మెల్యేని నిలదీశారు. ఆరంభంలో అశాభంగం ఏమిటని ఎమ్మెల్యే మరో నాలుగడుగులు వేశారో లేదో బెస్తపాళెం ప్రజలు మంచినీళ్లు లేక తాము పడుతున్న పాట్లు వివరించారు. దీంతోవవ్వేరు, రెడ్డిపాళెం, కట్టుబడిపాళెం, నాగాయగుంట మీదుగా యాత్రను స్పీడుగా లాగించేశారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ అల్లూరు నియోజక వర్గంలో గతంలో ఎన్నడూ జరగని రీతిలో అభివృద్ధి పనులు చేశానన్నారు. మూడేళ్ల వ్యవధిలో నియోజకవర్గంలో 82 కోట్ల రూపాయల పనులు జరిగాయన్నారు. బుచ్చిలోనే నాలుగు కోట్లతో అభివృద్ధి పనులుచేశానన్నారు. కోటి 30లక్షలతో సిమెంట్‌రోడ్లు, 30పడకల ఆస్పత్రి, 500మంది కరవు ఫించన్లు, 96లక్షలతో డ్రైన్లు, 750మందికి ఇళ్ల పట్టాలు ఇప్పించానని వివరించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, మండలాధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి, దేశం నాయకులు కావలి వెంకటేశ్వర్లు, ఆరూరు రవి, రాధారెడ్డి, ఎమ్వీ శేషయ్య ఈ యాత్రలో ఎమ్మెల్యేను అనుసరించారు.

# నేతల ముసుగులో టీచర్ల బది'లీలలు'

ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడాల్సిన ఉపాధ్యాయ సంఘాలు దారి తప్పి పోయాయి. ఉపాధ్యాయ సంఘాల నేతలు స్వంత పనులు చక్కబెట్టుకోవడం లోనూ, పైరవీల్లోనూ బిజీ అయిపోయారు. బదలీల కౌన్సిలింగ్ ప్రక్రియలో ఉపాధ్యాయ సంఘాలు రాజకీయ నాయకుల మాదిరి వ్యవహరిస్తున్నాయి. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన జిఓ సాకుతో ఉపాధ్యాయ సంఘాలు బదలీల ప్రక్రియ వ్యవహారాన్ని గందరగోళం చేసి పారేశాయి. ఎనిమిదేళ్లు పైబడి ఒకే హ్యాబిటేషన్ లేదా గ్రామంలో పనిచేసిన టీచర్లకు స్థాన చలనం కల్గించాలని ప్రభుత్వం భావించింది. దీంతో సంవత్సరాల తరబడి ఒకే స్కూల్‌లో తిష్ట వేసుకొని వున్నవారు, ఉద్యోగంతో పాటు ఇతరత్రా వ్యాపారాల్లో మునిగి తేలుతున్న ఉపాధ్యాయులు ఈ బదలీల నుంచి తప్పించుకొనే మార్గాలను అన్వేషిస్తున్నారు. ఇంతలో లడ్డూలా గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఎనిమిది సంవత్సరాల సర్వీసు ఒకేచోట పూర్తి చేసుకొన్నా, మరో ఆరు సంవత్సరాలు అదే పాఠశాలలో కొనసాగవచ్చని ఈ నెల రెండో తేది ప్రభుత్వం ఒక జిఓ విడుదల చేసింది. అంతే అప్పటికప్పుడు జిల్లాలోని ఎక్కువ మండలాల్లోని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఒక్కసారిగా మారిపోయారు. ఎనిమిది సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకొన్న ఉపాధ్యాయులు అన్ని మండలాల శాఖలకు నాయకులైపోయారు. ఈ పదవులు ఇచ్చేందుకు ఉపాధ్యాయ సంఘాల జిల్లా యూనిట్లకు 10వేల నుంచి 15వేల వరకు డొనేషన్లు సమర్పించినట్లు తెలిసింది. పి.ఆర్.సి. అనామిలస్ నివేదిక అమలు నుంచి, పెన్షనర్ల డిఏ నిలుపుదల, సకాలంలో డిఏ మంజూరు కాకపోవడం వంటి విస్తృత ప్రయోజనాలకై పోరాటాలను ఉపాధ్యాయ సంఘాలు పక్కన పెట్టేశారు. బదలీ పేరిట తప్పుడు తనానికి దిగారు.

## బార్ కోసం రోడ్డుపై డివైడర్

అధికార పార్టీ నాయకులు తలచుకొంటే నిబంధనలను అధికారులు తుంగలో తొక్కేస్తారు. వీరి ప్రాపకం, లంచాల కోసం అధికారులు అక్రమ మార్గాల్లో పనులు చేసి ప్రజలు ఇబ్బందులు పడేలా చేస్తారు. గూడూరు టౌన్ లోని హాస్పిటల్ రోడ్డులోని ప్రముఖ హోటల్ యజమాని బార్ లైసెన్సు పొందేందుకు ప్రభుత్వ ఆస్పత్రి అడ్డుగా నిలిచింది. ఈ హోటల్ యజమాని, ఎమ్మెల్యే దుర్గాప్రసాద్‌కు ముఖ్యుడు కావడంతో ఆర్ అండ్ బి అధికారులు తెలివైన ఎత్తుగడ వేసి రోడ్డుపై అడ్డంగా డివైడర్లు పెట్టారు. నిబంధనల ముసుగులో బార్ అండ్ రెస్టారెంట్‌కు అనుమతి వచ్చేలా చేశారు. కాని ఈ డివైడర్ ప్రజల పాలిట శాపంగా మారింది. అనవసరమైన చోట రోడ్డుకు అడ్డంగా దీన్ని పెట్టడం మూలంగా ఇటీవల ఇక్కడే ఓ వ్యక్తి లారీ చక్రాల క్రిందపడి నలిగిపోయాడు. పలు వాహనాలు ఇక్కడ ప్రమాదానికి లోనవుతున్నాయి. డివైడర్ అడ్డుగా పెట్టుకొని చెత్తా చెదారం పేరుకపోయేలా చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ తీరిక చూసుకొని ఈ అక్రమ డివైడర్ నిర్మాణాన్ని పరిశీలించాల్సి వుంది.

## జీతాల వెతలలో జడ్పీ టీచర్లు

జడ్పీ అధికారులు సకాలంలో సరైన నిర్ణయాలు తీసుకోకపోవడం వల్ల, జిల్లా పరిషత్ యాజమాన్యంలో నడిచే స్కూళ్లలో పనిచేసే ఉపాధ్యాయులు నెల నెలా సక్రమంగా జీతాలు తీసుకోలేక పోతున్నారు. ప్రతి నెల 1తేది జీతాలు

తరువాయి 11పేజీలో

